ఆయుధాల చోరీ కేసును త్వరలోనే ఛేదిస్తాం

మల్కాజిగిరి సీపీ సుమతి

మన తెలంగాణ/సిటీ బ్యూరో: కంటోన్మెంట్‌లోని మద్రాస్ రెజిమెంట్‌లో జరిగిన ఆయుధాల చోరీ కేసు త్వరలోనే ఛేదిస్తామని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి తెలిపారు. బొల్లారం లోని మద్రాస్ రెజిమెంట్ నుంచి ఏకే 47, ఇన్సాస్, 12గన్స్‌తోపాటు 12వందలకుపైగా బుల్లెట్లు మిస్సైన విషయం తెలిసిందే. దీనిపై ఆర్మీ అధికారులు బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆయుధాల చోరీపై డిఫెన్స్ ఇంటెలిజెన్స్, ఎన్ఐఏ, బొల్లారం పోలీసులు కలిసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు 12మంది అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించిన విషయం తెలిసిందే. వారి వద్ద నుంచి కీలక విషయం రాబట్టినట్లు తెలిసింది. ఆయుధాల మిస్సింగ్ కేసులో పురోగతి ఉందని, అన్ని దర్యాప్తు ఏజెన్సీలతో కలిసి పనిచేస్తున్నామని సిపి సుమతి తెలిపారు. త్వరలోనే నిందితుల వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.

రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుల చలో అసెంబ్లీ ఉద్రిక్తం

మన తెలంగాణ/నాంపల్లి: పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన చలో అసెంబ్లీ ఉద్రిక్తంగా మారింది. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 వేల మందికి పైగా కార్మికులు తరలిరాగా, పోలీసులు ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకుని ముందస్తు అరెస్టులు చేశారు. ఆంక్షలను దాటుకుని సుమారు రెండు వేల మంది నాంపల్లి నుంచి అసెంబ్లీ వరకు భారీ ర్యాలీగా చేరుకున్నారు. మీడియా పాయింట్ వద్ద ఆందోళన చేస్తున్నవారిని పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి దూరప్రాంత పోలీస్ స్టేషన్లకు తరలించారు. కనీసం భోజనం కూడా పెట్టకుండా సాయంత్రం వరకు నిర్బంధించి తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని కార్మికులు వాపోయారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు పట్టాభి లక్ష్మయ్య, వెంకట్ రెడ్డి, తదితరులు మాట్లాడుతూ.. గత తొమ్మిదేళ్లుగా బకాయిలు ఇవ్వకపోవడంతో అప్పులపాలై సుమారు 400 మంది కార్మికులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల రిటైర్ అయిన వారికి గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కూడా ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టారన్నారు. కేవలం విధుల్లో ఉన్నవారికే 2017, 2021 పీఆర్‌సీ అమలు చేస్తూ రిటైర్డ్ ఉద్యోగుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

ఎమ్మెల్యే శంకర్ దూషణలను కాంగ్రెస్ ఎందుకు ఉపేక్షిస్తోంది?: కవిత

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్ర ముఖ్యమంత్రే సొంత పార్టీ నేతలను ఉసిగొల్పి గూండా గిరిని ప్రోత్సహించడం ఏమిటని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతోన్న రాజకీయ పరిణామాలపై మంగళవారం ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. రాజకీయ ప్రత్యర్థులను రాజకీయంగా ఢీకొట్టాలే తప్ప చావు కోరుకోవడం ఏమిటని నిలదీశారు. షాద్ నగర్ కాంగ్రెస్ ఎంఎల్ఎ వీర్లపల్లి శంకర్ తన నోటి దురుసుతో ప్రత్యర్థి నాయకులను, కులాలను, వ్యవస్థలను దూషించడం, దుర్భాషలాడ టం ఇదే మొదటి సారి కాదని, అలాంటి నాయకుడిపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు క్రమశిక్షణ చర్య లు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఆయన దూషణలను కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుందా..? అని నిలదీశారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల వయోపరిమితిని వెంటనే పెంచాలి

ఎంతో కాలంగా పోలీస్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకుని ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల వయోపరిమితిని పెంచాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఎస్ఐ ఉద్యోగాలకు 38 ఏళ్లు, కానిస్టేబుల్ ఉద్యోగాలకు 36 ఏళ్ల వరకు వయోపరిమితి ఉండాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. వయో పరిమితి పెంచకుండా ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వటంతో ఎంతో మంది నిరుద్యోగులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ జిల్లాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థుల తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో మంగళవారం కవితను కలిశారు.

గాగిలాపూర్‌లో అక్రమ నిర్మాణం కూల్చివేత

మన తెలంగాణ/కుత్బుల్లాపూర్: దుండిగల్ సర్కిల్ పరిధిలోని చర్చి గాగిలాపూర్ ప్లాట్ నెం. 51, సర్వేనెంబర్ 194 లో S+1 పర్మి షన్ తీసుకొని S +2 నిర్మిస్తున్న అనధికార అంతస్తును మంగళ వారం అధికారులు కూల్చివేత లూ చేపట్టారు ఈ సందర్భంగా దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్.వెంకట మణి కరణ్ మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించే ఏ నిర్మాణాన్ని కూడా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. దుండిగల్ సర్కిల్ పరిధిలో తక్కువ గజాలలో అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. నిబంధనల ఉల్లంఘనకు చెక్ అనుమతులు ఒకలా తీసుకొని, అదనంగా అన ధికారిక నిర్మాణాలు చేపడుతున్న వారిని గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి అనధికార నిర్మాణాలను ఎప్పటికప్పుడు గుర్తించి, కఠిన చర్యలు తీసుకుంటూ డిమాలిషన్లు కొనసా గిస్తామని డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీని వాస్, టిపిఎస్ ముఖేష్ సింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు

- ఏపుగా పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలతో సిబ్బందికి తప్పని తిప్పలు
- మీ ప్రాణాలకు రక్షణ మాది కాదంటోన్న విద్యుత్ శాఖ

మన తెలంగాణ/రాజేంద్రనగర్: ఒకప్పుడు కరెంట్ లేని తీగలపై వస్త్రాలు ఆరవేసుకోవాలా అనే రాజకీయ నాయకులు చలోక్తులు ఉండేవి. కానీ నేడు పరిస్థితి భిన్నంగా మారింది. కరెంటు సరఫరా చేసే ట్రాన్స్ ఫార్మర్ భూమి పై ఉన్న మీ ప్రాణాలకు రక్షణ మాది కాదు అంటుంది విద్యుత్ శాఖ అధికారుల తీరు. రహదారిపై వెళ్లె వారితో పాటు అటుగా వచ్చే మూగ ప్రాణానులకు యమపాశంగా మారిన రక్షణ లేని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల పట్ల ఇంత నిర్లక్ష్య వైఖరి ఎటు దాడి తీస్తుందో తెలియని దుస్థితి నెలకొంది కాటేదాన్, శివరాంపల్లి విద్యుత్ సెక్షన్‌ల పరిధిలో. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ప్రమాదకరంగా ఉన్నాయని స్థానికులు మొత్తుకుంటున్నా పట్టించేకునే దిక్కు లేకుండా పోయిందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఆయా ట్రాన్స్‌ఫార్మర్‌ల కెపాసిటీకి మించిన విద్యుత్ వినియోగపు కనెక్షన్‌లు ఇవ్వడానికి ఉత్సాహం చూపే అధికారులు, సిబ్బంది పొంచి ఉన్న ప్రమాదాల నుంచి ప్రజలను, మూగ ప్రాణులను కావడానికి కనీస రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయడానిక సాహసించడం లేదు. వివరాల్లోకి వెళితూ... కాటేదాన్ పారిశ్రామికవాడ ఆ చుట్టు ప్రక్కల ఉన్న జనవాస బస్తీలు, కాలనీలలో కనీస రక్షణ వ్యవస్థలేని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు అనేకం ఉన్నాయి. కొన్నిచోట్ల చేతికి అందే ఎత్తులు ఉండగా, మరికొన్ని చోట్ల భూమికి అనుకుని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కనిపిస్తుంటాయి. ఈ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద మరమత్తులకు వెళ్లె విద్యుత్ సిబ్బందికి కూడా కొన్ని సందర్భాల్లో అక్కడ నెలకొన్న పరిస్థితి ప్రాణ సంకటంగా ఉంటుందని తెలిసింది. కనీసం ఇనుప కంచే లేదా సిమెంట్ బ్లాక్‌లతో కూడిన ప్రమాదనివారణ చర్యలు విద్యుత్ శాఖ తీసుకోవడం లేదన్నది స్థానికుల ఆవేదన. రహదారు వెంబడి ఉన్న ట్రాన్స్‌ఫార్మ్‌లను అనేక సార్లు భారీ వాహనాలు ఢీకొట్టిన సంఘటనలు ఉన్నాయి. స్తంభాలు సైతం విరిగి పోయి పెను ప్రమాదాలు తృటిలో తప్పాయి. కాటేదాన్ పారిశ్రామిక వాడలోని రహదారులతో ప్రమాకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు అనేకం దర్శనమిస్తాయి. అలాగే మార్కండేయనగర్, బాబుల్‌రెడ్డినగర్ బస్తీలలో చిన్న, చిన్న రోడ్ల ప్రక్కనే ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్‌ల వద్ద కనీస రక్షణ చర్యలు లేవు. మరో విషయం ఏమిటంటే నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే ఆలయ ప్రహారీలకు అనుకుని ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు దినదిన గండంగా పరిణమించాయని భక్తలు వాపోతున్నారు. దీనిపై అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందైనా ఉంది.

ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ ఏర్పాట్లు చేయాలి: బీజేపీ నాయకుడు అడికె రాజు

కాటేదాన్ పారిశ్రామిక వాడలోని పుష్టి ఫుడ్ బిస్కెట్ కంపెనీ రోడ్డుపై ప్రమాదకరంగా ట్రాన్స్ ఫార్మర్లు ఉన్నాయని సీనియర్ బీజేపీ నాయకులు అడికె రాజు తెలిపారు. ఈ విషయమై కాటేదాన్ ఏఈ , ఇతర ఎలక్ట్రిసిటీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆయన చెప్పారు. ఆ దారిన వచ్చిపోయే కార్మికులకు,మూగజీవులకు ప్రమాదకరంగా భూమికి అనుకునే విధంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. భూమి పై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లకు ఎత్తైన దిమ్మెలు కట్టి వాటిపై ఏర్పాటు చేయాలని కోరారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద చుట్టూ రక్షణ గోడల లేదా ఫెన్సింగ్ ఏర్పాటుతో పొంచి ఉన్న ప్రమాదాల నుంచి కాపాడాల్సిన బాధ్యత విద్యుత్ అధికారుల దే అని గుర్తు చేశారు. విద్యుత్ సిబ్బంది మరమ్మత్తులకు వెళ్లె సమయంలో ట్రాన్స్ ఫార్మర్ల చుట్టు దట్టంగా పెరిగి గడ్డి, మొక్కల వల్ల ఎదురవుతున్న ఇబ్బందులు తీవ్రతరం కాకముందే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పేద కులాల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

మన తెలంగాణ/హిమాయత్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ స్కీము ను ఎత్తివేసే కుట్రలు మానుకోని, యథాతథంగా పాత పద్ధతిలోనే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపి ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు.14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయిలు 8వెలకోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వేలాది మంది విద్యార్థులు చలో అసెంబ్లీ ప్రదర్శనను నిర్వహించారు. మార్గ మధ్యంలో పోలీసులు అడ్డుకోవడంతో విద్యార్థులు తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ ప్రదర్శన బర్కత్ పుర చౌరస్తా నుండి రెడ్డి కాలేజీ, నారాయణగూడ వైఎంసిఏ మీదగా విద్యార్థులు అసెంబ్లీ వైపు వెళ్ళడానికి ప్రయత్నించారు. దీంతో పోలీసులు అడ్డుకోవడంతో కొద్ది సేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బి.సి విద్యార్థి సంఘం కన్వీనర్లు పర్లగోర్ల మోడీ రాందేవ్, నిఖిల్ పటేల్ నాయకత్వం వహించారు. ఈ సందర్బంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఈ స్కీముకు బడ్జెట్ ఇవ్వకుండా ముఖ్యమంత్రి పేద కులాల జీవితాలతో చెలగాటం అడుతున్నారని విమర్శించారు, బీసీ, ఎస్సీ, ఎస్టీలు చదువుకుంటుంటే ఆధిపత్య పాలకులు ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నదని ద్వాజమెత్తారు. ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేసే కుట్ర కాకుండా 23 వేల ప్రభుత్వ పాఠశాలను రద్దు చేస్తామని ముఖ్యమంత్రి బహిరంగంగా ప్రకటించారని, అలాగే ఎంతో ఉన్నత విద్య ప్రమాణాలతో బలహీన వర్గాల జీవితాల మార్పు, అభివృద్ధి చేస్తున్న గురుకులాలను రద్దు చేసే కుట్రకు తెర తీస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు ఇలా ప్రజా వ్యతిరేక బీసీ,ఎస్సీ,ఎస్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారో ఎవరికీ అంతుచిక్కడం లేదన్నారు.గతంలో ముఖ్యమంత్రులంతా విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని,ఈ ముఖ్యమంత్రి గొడ్డలితో నరికే తిరోగమన చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.ఇప్పటికైన ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని

ఫీజుల రియంబర్స్ మెంట్ బకాయిలు 8వేల కోట్లు వెంటనే చెల్లిందాలని, పాత విధానం ప్రకారం పీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని కొనసాగించాలని కోరారు. ఈ ప్రదర్శనలో బీసీ నాయకులు రాజు నేత,నరేష్ గౌడ్, బాలయ్య, వంశీ, విద్యార్థులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ టీచర్స్ టెట్ పరీక్షకు తొలి రోజు 18,723 మంది హాజరు

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఇన్‌సర్వీస్ టీచర్లకు నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టిజి టెట్ ఇన్‌సర్వీస్ టీచర్స్2026 పరీక్షకు తొలిరోజు మొత్తం 21,038 మంది దరఖాస్తు చేసుకోగా, 18,723 మంది అభ్యర్థులు (89 శాతం) హాజరయ్యారు. బుధవారం 14 కేంద్రాలలో మొత్తం ఒక సెషన్లలో నిర్వహించనున్నట్లు టిజి టెట్ కన్వీనర్ జి.రమేష్ తెలిపారు.

విద్యాభివృద్ధిలో అధ్యాపకులే కీలకం

ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

మన తెలంగాణ/విద్యానగర్: సమాజంతో మమేకమై విద్యాభివృద్ధి కోసం మరింతగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి అధ్యాపకులకు సూచించారు.తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎల్ ఎఫ్) రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ రాష్ట్ర స్థాయి విద్యా సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులకు సమస్యలు ఉంటాయనీ, ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ కు సైతం ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. అదేసమయంలో వృత్తి ధర్మాన్ని పాటించాలన్నారు. టీచర్స్ దేశానికి టార్చ్ బేరర్స్ లాంటి వారనీ, ఉపాధ్యాయుల చేతిలో దేశ నిర్మాణం రూపుదిద్దుకుంటుందనీ గుర్తు చేశారు. డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్, ప్రముఖ ఎంబ్రియాలజిస్ట్ ఉపేంద్ర మాట్లాడిన ఈ సదస్సులో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. విజయ్, జాయింట్ సెక్రటరీ పుట్టపాగ విజయ్, నర్సింహారావు, నచందు, సురేందర్, హైదరాబాద్ కార్యదర్శి అశోక్ రెడ్డి, జావేద్, లెనిన్, రాజన్న, సైదులు సహ అధ్యాపకులు, వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

CITATION
IN THE COURT OF THE HON'BLE PRL. DIST. JUDGE AT: RAICHUR
R.A.NO. 37 / 2024

Hanumanthamma & Another
V/s
Y. Hanumantha & Others
Respondents No.: 7.
Smt. Nirmala W/o Suryaprakash D/o Mallayya, Aged about 70 years, Occ: Household, R/o East Maradpalli, Hyderabad.
11(a). Ravi S/o Channayya, Aged about 45 years, Occ: Business,
11(ba). Renuka W/o Late Raju, Aged about 42 years, Occ: Household,
11(bb). Teja S/o Late Raju, Aged abt 23 years, Occ: Student,
11(bc). Priyanka D/o Late Raju, Aged abt 20 years, Occ: Student, All R/o Shah Saheb Gutta, Maheboob Nagar, TS-509001.
11(bd). Smt Latha W/o Narendra, Aged abt 40 years, Occ: Household, All Boduppal Hyderabad.
Whereas the appellants initiated the above appeal against the judgement and decree passed by learned III ADDL. SR. Civil Judge court at Raichur in O.S.No.286/2022, dated:24-01-2024, you are hereby called upon to present in persons or through your pleader with objections if any or any kind of documents, papers if any on 06-11-2026 at 11.00 A.M. before this Hon'ble court, failing which the case will be heard and disposed off ex-parte as per law.
Given in my hand on this 27th of August 2026 with seal and signature.
"BY ORDER OF THE COURT"
Sd/- S.K.Purohit, Advocate,
Chief Administrative Officer,
Principal District Judge Court, Raichur.

PUBLIC NOTICE
All the public in general it is informed that my client VENKATESH GOVERDHAN RENUKUNTLA, aged about 59 years, Occupation: Self Employee (Tailoring), R/o. Flat No.12, Second Floor, Himalaya Apartment, New Maneklal Estate, Ghatkopar (West), Mumbai (Sub Urban), Maharashtra-400086, presently residing at Flat No.202, H. No.13-1-71, Mitra Sai Towers, Prabathnagar, Chaitanyapuri, Ranga Reddy District, Hyderabad-500060, Telangana, has acquired the property 1) Agricultural Dry Land extent Ac 0-02 Gts. In Survey No.576 and 50 Guntas in Survey No.576, situated at Peddaamberpet Village and Gram Panchayat, Presently Municipality, Hayathnagar Mandal, Presently Abdullapurmet Mandal, Ranga Reddy District, acquired through Registered Will Deed bearing document No.556/2007, dated 30-01-2007, registered at SRO Kurla -1, Bandra, Mumbai Sub Urban District from his father SRI. GOVARDHAN GOPIAH RENUKUNTLA. On the strength of above registered will deed my client is intending to get mutate the above said land in his name in the concerned revenue records of Peddaamberpet Village and Municipality. If any person/persons have got any objection or claims over the above said land they can approach the under mentioned address with documentary proof within 7 days from the date of this paper publication. After wards any objections or claims will not be entertained.
Sd/- S.R. RAVINDER RAO,
Advocate, Notary,
H. No. 3-125/88/8, Street No.3, Vivekananda Nagar Colony, Boduppal, Medipally Mandal, Medchal-Malkajgiri District-500092, Telangana State, CellNo.9849186342

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE, MEDCHAL- DISTRICT AT: MEDCHAL
O.S.No. 640 OF 2026
Between:
Smt. MULE SULOCHANA & Others ...Plaintiffs
AND
The TAHSILDAR, QUTBULLPUR MANDAL, MEDCHAL-MALKAJGIRI DISTRICT
ALL CONCERNED ...Defendants
To
1. The Tahsildar, Qutbullapur Mandal Medchal - Malkajgiri District - 500 055 At Devender Nagar, Gajularamaram(V).
2. All concerned & Others
Whereas the Plaintiffs had filed a suit against you for declaration to declare the Plaintiffs as the legal heirs of deceased person, MULE DEEPAK S/o Late MARUTHI RAO in respect of the schedule property as detailed in O.S.No. 640 of 2026. That you are hereby directed to appear either personally or through pleader on the **28th day of October 2026 at 10:30 AM,** in the court of Hon.II ADDL Junior Civil Judge at Medchal to answer the same. Failing which the Hon'ble court will pass appropriate orders as per available records according to law in your absence.
Schedule of Property: Plot bearing No.8/3 plinth area admeasuring 215.5 Sq ft out of 431 Sq ft Acc. land admeasuring 37.5 Sq. Yards equivalent to 31.35 Sq. Meters (Out of 75 Sq yds) in survey No. 171, Chinthal covered under Block No.5, Situated at Qutbullapur Village and Mandal, Under Qutbullapur Circle, CMC, Medchal-Malkajgiri District, Telangana State having acquired through Release deed document bearing No.2075 of 2009 of SRO Qutubullapur, dated 23-03-2009.
(By order of Court)
Sd/- A.SURESH, B.COM LLB (LLM) Advocate
Plot No.73, Road No.5, Shiva Sai Hills, Gajularamaram (V), Qutbullapur (M) Medchal-Malkjgiri District-CMC-500055.

O.A.NO. 731 OF 2026

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్ - హిమాయత్‌నగర్, 2వ అంతస్తు, సిసిపిఎల్ స్టెర్లింగ్ బిల్డింగ్, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029. ఇమెయిల్: sbi.17894@sbi.co.in
అనుబంధము-IV A (రూల్ 8(6) లోని నిబంధనను చూడుము)
ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన
[illegible]
ఆస్తి ID : SBIN1789403

రిజర్వు ధర	ఇఎండి	బిడ్డు పెంపుదల	వేలం తేదీ	వేలం సమయం
Rs. 89,70,000/-	Rs. 8,97,000/-	Rs. 25,000/-	13-10-2026	[illegible]

[illegible]
తేదీ: 08.09.2026, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఫారం నెం. INC-26
[illegible]
తేది: 09.09.2026

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
G.W.O.P. No. 11 OF 2026
Between:
Munukutla Srilakshmi D/o Duvvuri Lakshmi Narasimham W/o. Late Dr.M.V.S Sarma, Aged about 55 years, Occ:Assistant Commissioner, EPFO, Hyderabad. R/o.1-1-365/A, Flat No.126, Himasai Heights, Street No.6, Jawahar Nagar, Musheerabad, Hyderabad. Cell:9441465790 Email-duvvurisrilakshmi@gmail.com ...Petitioner
AND
2. All Concerned ...Respondents
IT IS INFORM TO THE GENERAL PUBLIC that the above named Petitioner have filed a suit for APPOINMENT OF GUARDIANSHIP OF INTELLECTUALLY HANDICAPPED DUVVURI PADMA KUMARI D/O LATE DUVVURI LAKSHMI NARASIMHAM, and person and property in respect of her 50% Share of the property i.e. Schedule A Property and Schedule B Property, and the same is stand posted on 25-09-2026 if anybody having any objection in the above suit to appear at 10:30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.
All that the Two Bed Room Flat bearing No.B-3 in first Floor in the Storeyed Building Called "RATANJALI TOWERS" with a Total Plinth area of 750 Sq Feet including Common area bearing assisment No. 160000 7828 and door No. 11-11-9/11with in the following boundries and also the car parking place of 90 Sq Feet marked as B-3 on ground (the Building is Ground Floors) Situated Nookalamma Temple Street, Ramaraopeta, Kakinada, Kakinada Muncipal area, Kakinada Sub Registry, Kakinada Mandal, East Godavari district Bounded By: EAST: Common Corridor, WEST: Open to Sky, NORTH: Flat No. B-4, SOUTH: Flat No.B-2
BOUNDRIES OF CAR PARKING PLACE MARKED AS B-3
EAST : Common Way, WEST: Car Parking place and relating to C-4, NORTH: Car Parking place and relating to C-5, SOUTH: Common Way
SCHEDULE B PROPERTY
All that the property bearing Plot No. 44-B, Sy No.990,, Admeasuring 600.00 Sq Yards Equivalent to 501.68 Sq Metres, Situated at Beeramguda, h/o Ameenpur, Mandal Patancheru, Medak District.T.S.Bounded by: North : Plot No.39, South: 30" Road, East :30" Road, West: Plot No.45
//By order of the Hon'ble Court//
MOHAMMED JAHED ALI
Advocate
O/o H.No. 19-5-479/3/C/1 Attapur Road, Kishan Bagh, Bahadpura, Hyderabad-64 Cell No.8555993161

OA/457/2026
[illegible]

O.A.NO. 709 OF 2026
[illegible]